keratam.in www.digital.keratam.in

# కెరటం

శుక్రవారం, 30 డిసెంబర్ 2022 పేజీలు 08

## నల్ల దుస్తులు, జెండాలతో
# నినదించిన సిపిఐ శ్రేణులు

- కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మగా గవర్నర్ వ్యవస్థ
- ప్రజాస్వామ్యానికి చీడపురుగులా మారిన గవర్నర్ వ్యవస్థ
- రాష్ట్రాలకు ప్రయోజనం లేని గవర్నర్ వ్యవస్థ అవసరమా
- బ్రిటీష్ కాలం నాటి గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి
- సమిష్టి ఉద్యమాలతో సమాఖ్య వ్యవస్థను కాపాడుకుంటాం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వినూత్న నిరసన

4



ఖమ్మంలో

# ఎరుపు మెరుపు

## కదంతొక్కిన వ్యవసాయ కార్మికులు

- ఊళ్లకుఊళ్లూ కదలడంతో ఉప్పెనైన నగరం
- అదిరిన కవాత్... దద్దరిల్లిన కళా దరువులు
- చద్ది మూటకట్టుకుని... చంకన బిడ్డను ఎత్తుకుని...
- విద్యుత్ పోరాట వీరుడు రామకృష్ణకు లాలసలాం..
- వేలాది మందితో ప్రదర్శన... మూడు కి.మీ పైగా జనం



ఖమ్మం నుంచి వనం నాగయ్య/శామ్.జల్ది

**కదం తొక్కుతూ... పదం పాడుతూ... కవాతు చేస్తూ... కోలాటమాడుతూ... చద్ది మూట కట్టుకుని... చంకన బిడ్డను ఎత్తుకోని...ముసలి ముతక... ఆడామగ... యువతీ యుకులు... ఊళ్లకు ఊళ్లూ కదలడంతో ఉప్పెనయ్యేను ఖమ్మం నగరం... ఎరుపు.. ఎరుపు.., ఎరుపు... ఎరుపు.. ఎటు చూసినా ఎరుపు ఎ మెరుపు...కూలి రైతుల చెమటచుక్కలతో తడిసిపోయెను ఖమ్మం నగరం... తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) రాష్ట్ర మూడో మహాసభల సందర్భంగా గురువారం నగరంలో నిర్వహించిన బహిరంగ సభకు వేలాదిగా జనం తరలిరాగా... దీనికి ముందు నిర్వహించిన ప్రదర్శన కనీవినీ ఎరుగని రీతిలో సాగింది.**

మూడు కిలోమీటర్లకు పైగా బారులుదీరిన వేలాది మంది జనంతో ర్యాలీ ఆకట్టుకుంది. మాజీ పార్లమెంట్ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తమ్మినేని వీరభద్రం ఈ ర్యాలీని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో ప్రారంభించారు. సభా ప్రాంగణం ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదాన ప్రవేశ ద్వారం నుంచి కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయనను స్వాగతించారు. మార్గంమధ్యలో జడ్పీ సెంటర్ వద్ద విద్యుత్ పోరాట వీరుడు సత్తెనపల్లి రామకృష్ణ **మిగతా 2లో...**








(మొదటి పేజీ తరువాయి)

స్మారక స్థూపం వద్ద రెడ్ షర్ట్ వాలంటీర్లు తమదైన శైలిలో నివాళులు అర్పించారు.

**- ఎరుపుమయం...**

ఖమ్మం ఎరుపుమయం అయింది. ఈ ప్రదర్శనలో ఎర్రచీరలు ధరించిన మహిళలు సుమారు 3000 మంది, ఎర్రచొక్కాలు, ఖాకీ పాయింట్లు, తలకు రెడ్ టోపీలు పెట్టుకుని,ఐదువేల మంది బూట్ల చప్పుడుతో సాగిన రెక్క వాత్ ఆకట్టుకుంది. మహిళలు కోలాట మాడుతూ ముందుకు సాగగా... ఎర్రసేన రెడ్ వాలంటీర్లు 'ఏక్ దో ఏక్' అంటూ చేసిన శబ్దంతో నగరం మార్మోగింది. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, నాయకురాలు బుగ్గవీటి సరళ మహిళలతో కలిసి కోలాటమాడుతూ ర్యాలీకి మరింత ఉత్సాహం తీసుకొచ్చారు. చిన్నారులు సైతం ఎరుపు మురిపాన్ని చూపుతూ కవాతో ముందుకు నడిచారు. వృద్ధులు సైతం దద్దరిల్లేలా డప్పు దరువు వేశారు. సీఐటీయూ నగర నాయకులు నర్రా రమేష్ కూతురు లోహిత ఏఐఏడబ్ల్యూయూ జెండాలు 42 పెట్టుకుని బైక్ నడుపుతూ చేసిన విన్యాసాలు అదరహో అనిపించాయి. గిరిజనుల కొమ్ము నృత్యం, బంజారా నృత్యాలు ప్రదర్శనకు హైలెట్ గా నిలిచాయి. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది చద్ది మూటలు కట్టుకుని, వాటర్ బాటిల్స్, క్యాన్లు వ్యాన్లు, లారీలు, బస్సుల్లో వేసుకుని కదలివచ్చి ర్యాలీలో పాల్గ న్నారు. కొందరు బిడ్డలను సైతం చంకలో వేసుకుని ర్యాలీకి హాజరయ్యారు. కేరళ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సం ఘం కార్యదర్శి చంద్రన్ సైతం ఈ ప్రదర్శనను చూసి ముగ్ధులయ్యారు. ఓపెన్ టాప్ వ్యాన్ పైనుంచి తన సెల్ఫోన్ కెమెరాతో ర్యాలీ దృశ్యాలను బంధించారు. పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన మయూరి సెంటర్, పాత బస్టాండ్, పాత ఎల్బీసీ ఆఫీస్ మీదుగా జడ్పీ సెంటర్కు చేరాక విద్యుత్ పోరాట వీరుడు సత్తైనపల్లి రామకృష్ణ స్మారక స్థూపం వైపు అందరూ మళ్లీ జోహార్లు అర్పించారు. లాలలాం సత్తైనపల్లి రామకృష్ణ అంటూ నివాళి అర్పించారు,

**- సీఎం పినరయ్ కు అపూర్వ స్వాగతం....**

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు అపూర్వ స్వాగతం లభించింది. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఖమ్మం వచ్చిన ఆయనకు స్థానిక సుందరయ్య భవన్ వద్ద వ్యవసాయ కార్మిక సంఘం నేతలు తమ్మినేని వీరభద్రం, బి. వెంకట్, పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వర్లు, మెరుగు సత్యనారాయణ తదితరులు రెడ్ షర్ట్ వాలంటీర్లు, బంజార మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. సుందర య్య భవన్లో కి సీఎంను తోడ్కొని వెళ్లారు. భవన్ ప్రవేశంలో ఉన్న సుందరయ్య విగ్రహానికి విజయన్ పూల మాల వేసి నివాళి అర్పించారు. సంఘం ఆవిర్భావ కులు సుందరయ్యకు లాల్సాలాం చేశారు. కొద్దిసేపు కార్యాలయంలో గడిపిన ఆయన ఆ తర్వాత స్థానిక ఎన్నెస్పీ గెస్ట్ హౌస్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆయన్ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు. ఆ పార్టీ జిల్లా నాయకులతో పాటు ఐఎంఏ డాక్టర్లు, ఐలూ నాయకులు, విద్యుత్ ఉద్యోగ సంఘాల నేతలు, ప్రయి వేటు పాఠశాలల యాజ మాన్యాలు, ఆవాజ్, ఐటీ హబ్ కంపెనీల ప్రతినిధులు తదితరులు సీఎంకు వినతిపత్రాలు సమర్పించారు. పలు పాఠశాలల చిన్నారులు సీఎంను కలిశారు.

















### ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన పార్క్‌కు

# వనమా పేరు ఎలా పెడతారు.?

- పార్క్ కు వనమా పేరు పెట్టాలి అనే ప్రతిపాదన విరమించుకోవాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం 6వ వార్డులో ఇటీవల నిర్మించిన పార్క్ కు ఎమ్మెల్యే వనమా పార్క్ అని ఎలా పేరు పెడతారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురు వారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 3దశాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన రామవరం ప్రాంతంలోని 6వ వార్డులో జవహర్ లాల్ నెహ్రూ విగ్రహం ఏర్పాటు చేసుకొని కొంతమంది యువకులు వ్యాయామం చేసేవారని ఇటీవల ప్రభుత్వం 20 లక్షల పైన కేటాయించి పార్క్ మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే త్వరలో జరగనున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సదరు పార్క్‌కు వనమా పేరుతో బోర్డు ఏర్పాటు చేయుటకు రూ.50,000 ప్రతిపాదనలు పెట్టడం జరిగిందని ఇది సరైంది కాదన్నారు. వనమా పేరు పెట్టుకోవాలంటే ఆయన సొంత డబ్బులతో పార్క్ ఏర్పాటు చేస్తే ఎవరికి అభ్యంతరం లేదని కానీ ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన పార్క్‌కు వనమా పేరు ఎలా పెడుతున్నారన్నారు భారత స్వాతంత్రో ద్యమంలో కీలకపాత్ర పోషించి మన దేశానికి మొట్టమొదటి ప్రధాని అయిన జవహర్ లాల్ నెహ్రూ పేరును ఆ బస్తీకి పెట్టారని అటువంటిది పార్క్ కు నెహ్రూ గారి పేరు పెట్టకుండా వనమా వెంకటేశ్వరావు పేరు పెట్టాలనుకోవడం అవివేకమ న్నారు. అధికారులు తక్షణమే స్పందించి సదరు ప్రతిపాదనలు విరమించుకోవాలని లేనియెడల 30వ తేదీన జరగనున్న కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు వంగా రవిశంకర్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు ఆట శ్రీకాంత్, తాటిపాముల హరిక్రిష్ణ, ఆకుతోట పవన్ కళ్యాణ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.








## అయ్యప్ప స్వామి ఆశీస్సులే అందరికి శ్రీరామరక్ష

### డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

జగత్రక్షకుడు, ఆపద్భాంధవుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులే జగమంతటికి శ్రీరామ రక్ష అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు శాతరాజుపల్లి ఆనంద్‌తో పాటు 10 మంది స్వాములు ఇరుముడులు కట్టుకొని శబరిమలై వెళుతున్న సందర్భంగా కొత్వాల వారికీ వీడ్కోలు పలికారు. దేవాలయ పూజారి బృందావనం నర్సింహ మూర్తి వీరికి ఇరుముడులు కట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో కఠినమైనదని, పవిత్రమైనదని అన్నారు. దీక్షాపరులు నియమ నిష్టలతో దీక్ష చేస్తే భగత్ సాక్షాత్కారం లభిస్తుందని అన్నారు. నిత్యం తెల్లవారు జామునే మేలుకొని చన్నీటి స్నానం చేస్తూ, ఒక్క పూట భోజనం చేస్తే మనస్సుకు ప్రశాం తత చేకూరు తుం దని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు గాజుల కిరణ్, నారా చలపతి, శ్రీకాంత్, రామకృష్ణ, రవి, గురుస్వాములు, స్వాములు, మహిళలు పాల్గొన్నారు.





## చిన్నారులను ఆశీర్వదించిన వనమా రాఘవ

**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్లావుల పాపారావు మనవడు, మనవరాలు పంచ కట్టు, ఓన్లీ ఫంక్షన్ కార్యక్రమానికి వనమా రాఘవేందర్ హాజరై, చిన్నారులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంట మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్యా రాంబాబు రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, నాయకులు ఎం.ఏ.రజాక్, కాసుల వెంకట్, సర్పం చులు బలరాం నాయక్, బండా వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, డైరెక్టర్లు బోడ హరి, శేషాద్రి వినోద్,నాయకులు బోడ గణేష్, గాజుల సీతారామయ్య, ఐక్య సత్యనారాయణ, శ్రీను, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### నల్ల దుస్తులు, జెండాలతో నినదించిన

# సిపిఐ శ్రేణులు

## సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వినూత్న నిరసన



- కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మగా గవర్నర్ వ్యవస్థ
- ప్రజాస్వామ్యానికి చీడపురుగులా మారిన గవర్నర్ వ్యవస్థ
- రాష్ట్రాలకు ప్రయోజనం లేని గవర్నర్ వ్యవస్థ అవసరమా
- బ్రిటీష్ కాలం నాటి గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి
- సమిష్టి ఉద్యమాలతో సమాఖ్య వ్యవస్థను కాపాడుకుంటాం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మగా మారి సమాఖ్య వ్యవస్థను బ్రస్టు పట్టిస్తున్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ మహాసభల పిలుపుమేరకు దేశవ్యాపిత నిరసన, ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా గురువారం భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన వ్యక్తంచేశారు. సిపిఐ, ప్రజా సంఘాల శ్రేణులు నల్లదుస్తులు, నల్ల రిబ్బన్లు, నల్ల జెండాలతో గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని నినదించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంరం కూనంనేని మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకొని కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారని విమర్శించారు. గవర్నర్ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందని, మోడీ ఆదేశాలతో ప్రజాస్వామ్యయుతంగా ఏర్పాటైన బిజెపీయేతర రాష్ట్ర ప్రభుత్వాను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. గవర్నర్ వ్యవస్థకు సంబందంలేని విషయాల్లో జోక్యంచేసుకుంటూ ప్రజాస్వామ్యానికి చీడపురుగులా ఈ వ్యవస్థ మారిందన్నారు. రాష్ట్రాలకు, రాష్ట్రాల ప్రయోజనాలకు ఎలాంటి ఉపయోగంలేని బ్రిటీష్ కాలంనాటి వ్యవస్థను అని, ప్రజల ఓట్లతో ఎన్నికైనా శాసన వ్యవస్థ, పాలకవర్గం ఉన్నతర్వాత ఎలాంటి అధికారంలేని రబ్బరు స్టాంపులాంటి గవర్నర్ వ్యవస్థతో పనేంటని ప్రశ్నించారు. తక్షణమే ఈ వ్యవస్థను రద్దు చేయాలని లేనిపక్షంలో ఉద్యమాలు మరింత ఉధృతంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. ఒకే పన్ను, ఒకే ఎన్నిక, ఒకే మతం, ఒకే భాష, ఒకే సంస్కృతి నినాదంతో అధ్యక్షతరహా పాలనకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తూ సమాఖ్య వ్యవస్థను నీరుగార్చే కుట్ర చేస్తోందని, దీన్ని ఐక్య ఉద్యమాలతో తిప్పి కొడతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, దుర్గరాశి వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాసరెడ్డి, నలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వట్టికొండ మల్లికార్జునరావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, జి.వీరస్వామి, వంగా వెంకట్, గేద్దాడు నగేష్, పోలమూరి శ్రీనివాస్, ఎం. ధనలక్ష్మి, కె.రత్నకుమారి, ఎస్కె.నాగుల్ మీరా, ఎస్. ఫహీమ్, పోలమూరి శ్రీనివాస్, కౌన్సిలర్ల బోయిన విజయ్ కుమార్, పి.సత్యనారాయణ చారి, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, రంజీ తదితరులు పాల్గొన్నారు.







# సాయిలు ఆశయాలు సాధించాలి

## వర్ధంతి సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, కార్మికవర్గ శ్రేయస్సుకోసం శ్రమించిన బరిగెల సాయిలు ఆశయాలు సాధించేందుకు నేటితరం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. దళిత హక్కుల పోరాట సమితి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఐ మాజీ రాష్ట్ర నాయకుడు, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, వర్కర్స్ యూనియన్ నేత బరిగెల సాయిలు 4వ వర్ధంతి సభ గురువారం రామవరంలోని విఎంపి గ్రౌండ్లోని సాయిలు స్థూపం వద్ద సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సాయిలు చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడుతూ వర్కర్స్ యూనియన్ దివంగత నేత యూనియన్ కొమురయ్య అనుచరుడిగా సింగరేణి కార్మికవర్గానికి ఎనలేని సేవలందించాడని, సిపిఐ, ప్రజా సంఘాల భాద్యుడిగా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారించిన ఘనత సాయిలుకే దక్కుతుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ విస్తరణకు అనునిత్యం కృషి చేశాడని కొనియాడారు. పార్టీ, ప్రజా ప్రతినిధ్య పదవులు కొనసాగుతూ నిస్వార్ధంగా సేవలందించారని, నిరాడంబరుడుగా సాయిలు జీవితం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆదర్శమన్నారు. ఆయన ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు పునరంకితం కావాల్సిన అవసరం ఉందన్నారు. సంస్మరణ సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, వై. శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వంగా వెంకట్, జి.వీరస్వామి, కె.రత్నకుమారి, ఎం. ధనలక్ష్మి, పెయ్యాల రంగారావు, వాకపల్లి హరినాద్, తూముల శ్రీనివాస్, పాటి మోహన్, మద్దెల విజయలక్ష్మి భాగ్యలక్ష్మి షాహిన్ మరియు బరిగల సాయిలు గారి కుటుంబ సభ్యులు బరిగల సంపూర్ణ, ప్రవీణ్, బరిగల భూపేష్, బరిగల పద్మలత, శ్రీలత, హరీష్ కుమార్, సాయి లోకేష్ కుమార్, సాయి, బరిగల సత్యం, బరిగల స్వామి, శారద, పద్మ, రాజకుమార్, తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



## బహుజనుల బతుకుదెరువు మార్పు

# బీఎస్పీతోనే..

- ఆదివాసి తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు అల్లెంకోటి
- తన బృందంతో బీఎస్పీ తీర్థం పుచ్చుకున్న అల్లెంకోటి

**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

బహుజన సమాజ్ పార్టీ విధి విధానాలు నచ్చి బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, బీఎస్పీ సీనియర్ నాయకులు నల్లగట్ల రఘు ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ చేతుల మీదుగా తెలంగాణ తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు అల్లెంకోటి తన బృందంతో తెలంగాణ బిఎస్పి రాష్ట్ర కార్యాలయంలో బిఎస్పి కండువా కప్పుకొని గురువారం పార్టీలో చేరడం జరిగింది.



ఈ సందర్భంగా అలంకోటి మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ బహుజనుల బతుకుదెరువును బాగు చేసే పార్టీ అని దానికి అనుగుణంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచన విధానం తనకెంతో నచ్చిందని ఆయన పని విధానం ఆకర్షితులై ఈ పార్టీలో చేరడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.బీఎస్పీ పార్టీ ఆదివాసీల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందని పోడు భూముల సమస్యలను పరిష్కరించి గిరిజనులకు పట్టాలి ఇప్పించుటకు నిరంతరం పోరాడుతుందని గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నటువంటి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పక్షాన మనం నిలబడితే తప్పకుండా బహుజన రాజ్యం సిద్ధించి బహుజనులకు తగు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ ఆదివాసీల యూనివర్సిటీ కోసం నిరంతరం పార్లమెంట్‌లో పోరాడుతున్నారని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో పినపాక గడ్డమీద బహుజన సమాజ్ పార్టీ జెండా ఎగరేసి బహుజన రాజ్యాధికారాన్ని తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఇసంపల్లి శివకుమార్, నారా పోగు దుర్గాప్రసాద్, కొమరం సైదులు, మడకం శ్రీనివాస్, గోగ్గల నారాయణ, కొమరం శ్రీను, సోయం సుక్కన్న, పునేం రవి, ముగేష్, పునేం పెద్ద రవి, మీడియం రమేష్, సోంబాబు, పునెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం ఏరియాలో మినిస్ట్రీ ఆఫ్ కోల్

# డిప్యూటీ సెక్రెటరీ విస్తృత పర్యటన

**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం కార్పొరేట్ లో జరుగనున్న ఆన్యువల్ జనరల్ బాడీ మీటింగ్‌కు విచ్చేసిన డిప్యూటీ సెక్రెటరీ, మినిస్ట్రీ ఆఫ్ కోల్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డి.కే. సోలంకి కొత్తగూడెం ఏరియా లోని జి.కె. ఓ.సి. మైన్‌ను సందర్శించి నారు. జి.కె. ఓ.సి. మైన్ కు సంభంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జి.కె. ఓ.సి. వ్యూ పాయింట్, ఎకో పార్క్‌ను సందర్శించినారు. ఎకో పార్క్‌లో మొక్కను నాటినారు. ఈ సందర్భముగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్ డి.కే. సోలంకికి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేశ్, జి.ఎం.(సి.పి.పి.) సి.హెచ్. నరసిం హరావు, ఎస్ఓటు జిఎం నారాయణ రావు, వి.కె. ఓ.సి. పిఓ శ్రీరమేష్, జి.కె. ఓ.సి. మేనేజర్ మురలి, జిఎం పర్సనల్ పి. సామ్యూల్ సుధాకర్, అడిషినల్ మేనేజర్ దిలీప్ కుమార్, సీనియర్ పి.ఓ. జి.సుధాకర్, ఎస్ఎస్ఎస్ కో-ఒర్డినేటర్ సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపటిలోగా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలి

### కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్

**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**



సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డ్ల రెనువల్ కోసం ఈ సంవత్సరం నవంబర్ 2022 నుండి డిజిటల్ సర్టిఫికేట్‌ను జీవన్ ప్రమాన్ సమీకృత పోర్టల్ ద్వారా సమర్పించేందుకు యజమాన్యం ఏర్పాట్లు చేసిందని కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఒక్క సారికి ఇప్పటివరకు తమ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించని విశ్రాంత ఉద్యోగుల తమ వీలును బట్టి డిజిటల్ మాధ్యమములో గాని, లేదా ఇంతకు మునుపు ఉన్న (హార్డ్ కోఫీ, స్కాన్ కోఫీ, ఈ మెయిల్) పద్దతిలో గాని లైఫ్ సర్టిఫికేట్ ను డిసెంబర్ 31వ తేదీ లోగా సమర్పించే సౌకర్యాన్ని అందుబాటులో ఉంచారని తమ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించక పోతే జనవరి 2023 నుండి స్కీమ్ నిబంధనలకు అనుగుణంగా ఉచిత సేవలు నిరాటంకంగా పొందలేరని, సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించని వారు వెంటనే తమకు అనుకూలమైన ఏ మాధ్యమం ద్వారా నైనా (హార్డ్ కోఫీ, ఈ మెయిల్, డిజిటల్ మాధ్యమం ) 2022 డిసెంబర్ 31 వ తేదీ లోగా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించవలసి ఉంటుందని కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ఒక ప్రకటనలో తెలియజేసినారు. అలాగే సిపిఆర్ఎంఎస్-ఈ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించని వారు వెంటనే తమకు అనుకూలమైన ఏ మాధ్యమం ద్వారా నైనా (హార్డ్ కోఫీ, సిపిఆర్ఎంఎస్ సెల్ సి.ఎం.ఓ. ఆఫీసు కి ఈ మెయిల్, డిజిటల్ మాధ్యమం ) 2022 డిసెంబర్ 31 వ తేదీ లోగా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించవలసి ఉంటుందని, ఒక సారి డిజిటల్ మాధ్యమం లో లైఫ్ సర్టిఫికేట్ సమర్పించిన తరువాత మరలా కాగితపు ప్రతులను కార్యాలయములో సమర్పించే అవసరం లేదని కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ తెలిపారు.



## అయ్యప్ప ఇరుముడి కార్యక్రమములో పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రటరీ ఏడవల్లి కృష్ణ

**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**



కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా లో యూత్ కాంగ్రెస్ నాయకులు కొటేష్ నాయక్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇరుముడి మహెూత్సవ కార్యక్రమములో పాల్గొని అయప్ప మాల ధరించిన స్వాములకు పూలమాలలు వేసి స్వామి వారిని దర్శించుకొని అనంతరం ఏడవల్లి మాట్లాడుతూ నలుబై ఒక్క రోజు నియమా నిష్ఠలతో కఠోర దీక్షతో పూజలు నిర్వహించి అనంతరం శబరి బయల్దేరివెళుతున్న స్వాములు తగు జాగ్రత్తలు పాటించి మి రాకపోకల యందు ఆ అయ్యప్ప కృప ఉండాలని వెళుతున్న స్వా ములు అందరూ కూడా అయ్యప్ప స్వామి దర్శనం కనులారా తిలకించి రావాలని అయ్యప్పను కోరుకుంటున్నానని ఏడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమ ములో హరి నాయక్,వెంకట్రావు నాయక్, రామకృష్ణ, నిరంజన్, మున్న, భూక్యా మోహ న్, బొడ హరి నాయక్, కోటి అయ్యప్ప బృందం సుమారు 70మంది పాల్గొన్నారు.



## సోషల్ మీడియా వేదికగా..

# ప్రజలను చైతన్యపరచాలి



- ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలి
- పార్టీ కోసం సైనికుల్లా కష్టపడే వారికి సముచిత స్థానం
- సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిక్సూచి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విస్తృతస్థాయి సమావేశం
- పార్టీ చేపట్టే కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసిన రేగా కాంతారావు




**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

సోషల్ మీడియా వేదికగా.. ప్రజలను చైతన్యపరచాలని, ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, పార్టీ కోసం సైనికుల్లా కష్టపడే వారికి సముచిత స్థానం ఉంటుందని, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం వాసవి నగర్ గిరిజన భవన్ నందు పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విస్తృతస్థాయి సమావేశం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌తో ప్రత్యేక సమావేశమై పార్టీ చేపట్టే కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. భారీ గజమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్, పార్టీని మరింత అభివృద్ధి చేయడానికి సైనికుల్లా కష్టపడాలని కష్టపడే వారికి సముచిత స్థానం ఉంటుందని ఆయన అన్నారు. పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు, సంక్షేమ పథకాలను గడపగడపకు చేర్చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లలేదు అందుకు సోషల్ మీడియా వారియర్స్ విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్ వేదికగా ప్రజలను చైతన్యపరచాలన్నారు. రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించాలన్నారు. ఇప్పటినుంచే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు, సీఎం కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారి తీవ్రంగా కృషి చేయాలని కొనియాడారు. సోషల్ మీడియాలో ఏ పార్టీకి లేనంతగా స్వచ్ఛంద సైనికులు ఉన్నారని ఆయన అన్నారు. ప్రజలకు పార్టీని మరింత చేరువ చేసేందుకు సోషల్ మీడియా నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామస్థాయి వరకు చేరేలా ప్రతి ఒక్కరు సోషల్ మీడియాలో చురుగ్గా పనిచేసే ఎప్పటికప్పుడు సమాచారం చేరవేసే విధంగా ఉండాలని సూచించారు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్ నిరంతర ఉచిత విద్యుత్, ఆడపిల్ల పెండ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామన్నారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్న ప్రభుత్వమని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు, రైతుల సంక్షేమం కోసం అందజేస్తున్న రైతుబంధు రైతు బీమా 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని వారు సోషల్ మీడియా వారియర్స్‌కు సూచించారు. పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ. 1,00,116, ఆర్థిక సాయం అందజేస్తున్నదన్నారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ప్రత్యేక టీం సభ్యులు, మణుగూరు బీఆర్ఎస్ పార్టీ టౌన్ సోషల్ మీడియా అధ్యక్షులు మారోజు రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా అధ్యక్షులు కాట్రగడ్డ సురేంద్ర పటేల్, పినపాక మండల సోషల్ మీడియా అధ్యక్షులు శ్యామల సతీష్, అశ్వాపురం మండలం సోషల్ మీడియా అధ్యక్షులు మల్లబోయిన ప్రశాంత్ యాదవ్, బూర్గంపాడు మండల సోషల్ మీడియా అధ్యక్షులు గంగాపూరి చంద్రశేఖర్, కరకగూడెం సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టి మల్ల ప్రవీణ్, ఆళ్లపల్లి మండల సోషల్ మీడియా అధ్యక్షులు కంచర్ల సందీప్, సోషల్ మీడియా సభ్యులు ఎండి ఆదామ్, నజీర్ సోను, మోదుగు వంశీ, పాపాల వీరబాబు, సందీప్ యాదవ్, తాళ్లపల్లి నాగరాజు, శివశంకర్, బోయిళ్ళ రాజు, ప్రవీణ్, రామకృష్ణ, పద్మారావు, శ్రీకాంత్, క్లాసిక్ రాము, చిరంజీవి,గుగులోత్ రవి, రాము, పుస సంతోష్, గుగులోత్ రాంబాబు నాయక్, మహేష్, రామకృష్ణ, నిట్ట ప్రభాకర్, చిరంజీవి, మంగళగిరి రామకృష్ణ, సాంబ, చిట్టి మల్ల శ్రీను, చీకటి రఘు, శ్రీను, వెంకటేష్, సోషల్ మీడియా వారియర్స్ పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మహిళలు వృద్ధిలోకి రావాలి

- విద్యా కోర్సులను సక్రమంగా ఉపయోగించుకోవాలి
- స్వయం ఉపాధి పొంది ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి
- సింగరేణి సీనియర్ పిఓ బేతి రాజు
- సింగరేణి సేవా సమితి వృత్తి శిక్షణ తరగతులను పరిశీలన



**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

మహిళలు వృద్ధిలోకి రావాలని, విద్యా కోర్సులను సక్రమంగా ఉపయోగించుకోవాలని, స్వయం ఉపాధి పొంది ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని సింగరేణి సీనియర్ పిఓ బేతి రాజు అన్నారు. సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో పరిసర ప్రాంత మహిళల కోసం బాబుక్యాంప్ ఏరియా సేవా సెంటర్‌లో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ వృత్తి విద్యా కోర్స్‌ను సీనియర్ పిఓ బేతి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా బేతి రాజు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ సామాజిక భాధ్యతగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో పరిసర ప్రాంత మహిళల ఆర్థిక ప్రయోజనం కోసం నిర్వహించబడుతున్న వృత్తి విద్యా కోర్సులను సక్రమంగా ఉపయోగించుకొని, క్రమం తప్పకుండా హాజరై, కోర్సు పూర్తి చేసి మంచి శిక్షణ పొంది వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టైలరింగ్ కోర్స్ నేర్చుకుంటున్న మహిళలు తయారు చేసిన టైలరింగ్ రికార్డ్స్, అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సేవా కో-ఆర్డినేటర్ మునీలా, లత, ఫ్యాకల్టి ముబినా, ఈఏ షరీఫ్ సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త టెండర్లోకి పాత లిస్ట్ ప్రకారమే తీసుకోవాలి

## ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో జి ఎం ఆఫీస్ ముందు ధర్నా వినతిపత్రం

**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం రుద్రంపూర్‌లోని జీకే ఓసీలో 2014 నుంచి 2019 వరకు పనిచేసిన పాతలిస్టు వారినే ఓపెన్ కాస్ట్ లో పనిలోకి తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టియూ) సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఎస్‌సీసీడబ్ల్యూయూ) ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం జి.ఎం. ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం ఎస్‌సిసిడబ్ల్యుయు, కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు కందగట్ల సురేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, ఎస్‌సిసిడబ్ల్యుయు కొత్తగూడెం రీజియన్ ప్రధాన కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ 2014 నుండి సుమారు 400 మంది కార్మికులు మహాలక్ష్మి విపిఆర్ కంపెనీలలో పనిచేశారని, ఆ టెండర్ అయిపోవడంతో చాలామంది కార్మికులు నిరాశ్రయులుగా మిగిలిపోయారని తెలిపారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన సుశీ హైటెక్ కంపెనీ మేనేజ్మెంట్ వారు, తమ కంపెనీ వారితోటే పనులు చేపించుకుంటాం ,లోకల్ గాని అలాగే




పాతవారిని గాని తీసుకొని పని చేపించలేమని కావున అవకాశం కల్పించాలని వారు అంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు. పాత లిస్ట్ ప్రకారమే కార్మికులందరినీ పనిలోకి తీసుకోవాలని వారు గత 20 సంవత్సరాలుగా ఆయా కంపెనీలు పనిచేస్తూ ఓపెన్ కాస్ట్‌లో పని జీవన ఆధారంగా పనిచేసుకుంటూ బ్రతుకుతున్నారని ఇప్పుడు వారికి అవకాశం లేదని చెప్పడం సరైనది కాదని, 400 మంది కార్మికులు భూములు, కోల్పోయిన వాళ్ళు ఇల్లు కోల్పోయిన వాళ్ళు చాలామంది ఉన్నారని, రెక్కలు ముక్కలు చేసుకుని ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నరని వారు అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమవుతారని అలాంటివారిని ఇప్పుడు తీసుకోమని చెప్పడం సరైనది కాదని 2014 -2019 వరకు పాత లిస్టులో ఉన్న వారిందరినీ ఇప్పుడు వచ్చిన కొత్త కంపెనీ వారు విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుంది, లేనియెడల జరగబోయే పరిణామాలకు సింగరేణి మేనేజ్మెంట్ యే బాధ్యతా వహించవలసి ఉంటుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిసిడబ్ల్యుయు కొత్తగూడెం రీజియన్ సహకారదర్శి మోత్కూరి మల్లికార్జునరావు, నాయకులు చలపతిరావు, అర్జున్, శ్రీనివాస్, సురేష్, జాన్ పాషా, నెమళ్ళ రాకేష్ రాజు, కొండలరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## మూత్రశాలల నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోండి

### న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా

**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం మరుగుదొడ్లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా అన్నారు. గురువారం న్యాయమూర్తి చంద్రుగొండలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో బాల బాలికలు 130 మంది చదువుతున్నప్పటికీ వారికి కేవలం రెండే మూత్రశాలలు ఉండటం చూసి విస్మయం వ్యక్తం చేశారు. ఈ విషయం రాష్ట్ర హైకోర్టు దృష్టికి వెళ్లి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీ చేపట్టినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మన ఊరు మనబడి అనే పథకం కింద నాలుగు మూత్రశాలలు మంజూరైనట్లు న్యాయమూర్తికి వివరించారు. పాఠశాలలోని వేరు వేరు తరగతులకు వేరు వేరు విశ్రాంతి సమయాలను కేటాయించాలని న్యాయమూర్తి సూచించారు. మూత్రశాలల వద్ద రద్దీ తప్పుతుందని అన్నారు. విశ్రాంతి సమయ విరామాలలో బ్లీచింగ్ పౌడర్ తో మూత్రశాలలను శుభ్రం చేయాలని ఆదేశించారు. మంజూరైన మూత్రశాలలను త్వరితగతిన నిర్మాణం చేయించడం కోసం గాను కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయ మూర్తికి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థకు నివేదిక సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు.



## డైరెక్టర్ ఫైనాన్స్ ఎన్ బలరామ్‌ని కలిసిన జేబిసిసిఐ మెంబర్ డిడి రామానందన్

**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

సిఐటియూ - ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సమావేశాలు డిసెంబర్ 28, 29 తేదీలలో కొత్తగూడెంలో నిర్వహించారు. ఏఐసిడబ్ల్యూఎఫ్ జనరల్ సెక్రటరీ మరియు జేబిసిసిఐ మెంబర్ డి.డి.రామానందన్ కొత్తగూడెం వచ్చిన సందర్భంగా సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్ ఎన్.బలరాంని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ ఐఆర్ పిఎం ఏ.ఆనందరావు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు విజయగిరి శ్రీనివాస్, కంపేటి రాజయ్య పాల్గొన్నారు.



## కేటీఆర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే వనమా

**శామ్, డిసెంబర్29(కెరటం ప్రతినిధి)**

హైదరాబాదులో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారక రామారావు మామ పాకాల హరినాథరావు మృతి చెందారని విషయం తెలిసి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంటేశ్వరరావు రాయదుర్గంలోని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి కేటీఆర్, శైలమా కుటుంబ సభ్యులు ఓదార్చి, దివంగత హరినాధరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.